# ★★★ హృదయముందా....? ★★★

పూర్ణ అవ్వారి

[కర్కశ సంఘం కోరలుచాచుకుని కబళించడానికి చూస్తూవుంటుందెప్పుడూనూ. మూఢాచారాలను నెత్తిమీద రుద్దుతుంది. మూఢ నమ్మకాల్ని విశ్వసించమని శాసిస్తుంది. తన ఆజ్ఞను పాటించని వ్యక్తుల్ని వెలివేస్తుంది. ఎంతటి ఘోరానికైనా ఒడిగట్టుతుంది. బహిష్కరించడం, వెలివేయడం, దీనిసూత్రాలు కాబోలు!]

●

కృష్ణవేణికి పధ్నాలుగేళ్లుంటాయి. ధనాశాపరులై, తలిదండ్రులు, ఆమెని, ఓ మూగిముసలికిచ్చి పెళ్ళి చేస్తామనేటప్పటికి వలవల ఏడ్చింది. తనకి రూపంలోనూ, విద్యలోనూ, తెలివి తేటల్లోనూ ఏమి లోటు? తనకీ ఖర్మం ఏమిటి?

"అమ్మా! మీకు జ్ఞానంలేదుటే? తోటి పిల్లలంతా, యీడూజోడుగా కాపురం చేస్తోంటే నాకీగతి ఏంటి? నాన్నెల్లా ఒప్పుకున్నారే?" అని గుడ్లనీరు గ్రుక్కుకుంది, కృష్ణవేణి.

"అల్లా అనకమ్మాయి. పిచ్చిపిల్లవై పోతున్నావు మరీని. ఈ నోరుండి, చదువుకున్న, కుర్రకారంతా ఏమిసంపాదించి సాగులెడుతున్నారేం? వెయ్యి కాలాలకీ, నువ్వూ, మీ ఆయన, సుఖంగా వుండటమే మాక్కావలసింది? చూడు! ధనమా? దొడ్లా? భూములా? ఏమిలోటు? చిలకా గోరింకల్లాగా—"

కృష్ణవేణి ఇంకక్కడ నిలబడలేక పోయింది. బిట్టుగారోదిస్తూ, చరచరా వెళ్ళిపోయింది.

* * *

పెళ్ళిఅయిన మర్నాటునుంచే, ఆ మూగి అల్లుడు క్షేమ సమాచారాల వుత్తరాలతో, అత్తారిల్లు ముంచెత్తాడు. పోస్టు బంట్రోతును, యమకింకరుడులా చూసేది, కృష్ణ.

అల్లుడి అవ్యాజప్రేమకి, ఆనందాశ్రువులు రాల్చేవారు, కృష్ణ తలదండ్రులు!

కార్యం చేస్తామంటే ప్రస్తుతం అక్కర్లేదు, రెండు నెలలు పోనీయండని వుత్తరంరాసేడు, ముసలి జామాత. కారణం ఏమిటుందీ? 45 రోజుల్లో గుణమిచ్చే, పిచ్చికల లేహ్యం వ్యవధి అప్పటిక్కాని పూర్తవదు.

* * *

ఇప్పుడు కృష్ణ పతివ్రతైంది. అర్ధాంగి. భర్త ముసలివాడైనా - మూగైనా, తను నాగరికతా వాతావరణంలో, పెర్గిన యువతైనప్పటికీ, సలక్షణంగా కాపురం చేస్తోంది కనుక. ఆమె పడే మానసిక భాధ ఎవరికి గ్రాహ్యం? ఆమెను రాత్రింబగళ్లు దహించే, మనోవ్యధను గుర్తించడానికెవరికిపట్టింది? కొట్టొస్తూన్న యౌవనంతో, విషాద ఘట్టాల్తో జీవిత యానం సాగించే, ఆ అభాగ్యజీవి సంగతాలోచించే వాళ్లెవరు?

రోజులు దొర్లాయి. ఆ రాత్రి గడియారం ఎనిమిది కొట్టింది. భార్య నొకసారిచూసి, డాబామీదికి పోయి గుర్రు కొడ్తూన్న భర్తనుచూసి నిట్టూర్చి

* "శ్రీవిస్ ఆమ్ల" తలనూనె సువాసనకలదు. *

మంచంమీద వ్రాలింది. ఇక సహింపలేక పోయింది. ఓర్చుకోలేక పోయింది. నిర్ధారణ చేసుకుంది, కృష్ణ?

* * *

సంఘ సంస్కారణంటే, చెవి కోసుకునే ప్రసాద్, పూర్వాచారా పరాయణుడైన, తండ్రి నెదిర్చేడు. ఉత్తర, దక్షిణ ధృవాల కలయిక అసంభవంగదూ! ఇంటివద్దర శాంతిలేక పోయింది. ఆశయాలకు వ్యతిరేకంగా, నడువలేక పోయాడు. ఆదర్శాన్ని విస్మరించలేకపోయేడు. గృహం త్యజించి పట్టణంలో కాపురం పెట్టిన ప్రసాద్, ప్రక్కింటి పడుచుపడే కష్టాలను, కడముట్టించాలనుకున్నాడు.

కృష్ణవేణి, ప్రసాద్‌లు, అంతర్హిత మయ్యేవర్కు వారి ప్రేమగాథ నెవరూ పసికట్టలేక పోయారు. వెలిఅన్నారు. ఉందిగా వజ్రాయుధం— బహిష్కారం. కులట-పతిత-ఇవీ బిరుదులు. సంఘమిచ్చిన బిరుదులు. ఏడాది గడిచింది. ఒక పిల్లాడు పుట్టి పోయేడు కృష్ణకు. సంఘం కడుపుబ్బింది. సహించలేక పోయింది.

మూగి ముసలిభర్త పీకనొక్కి, కోర్టులు త్రిప్పి ప్రసాద్‌ను జైలుకు పంపి, కృష్ణకు ప్రాయశ్చిత్తం చేసి, కలుపుకు నేవరకు కళ్లు మూయలేదు సంఘం— ప్రాయశ్చిత్తంతో రంకును కడిగివేసిన పవిత్రసంఘం పూజనీయం కాదూ???

వారం గడువకుండానే, పాము కాటువల్ల పరలోక యాత్రకువెళ్ళిన మూగిపెద్ద మనిషి, భార్యకు శాస్త్రోక్తంగా, కేశఖండనం చేయించాలంది సంఘం ఆహా! ఏమికట్టుబాట్లు!! కృష్ణ బావురుమంది.

పల్లె పడుచులు, నీళ్లు తేవడానికని, నదివొడ్డుకువెళ్ళి, పాలిపోయిన శవాన్ని చూసి, హాహాకారాలు చేసారు. 7 గంటలకు, కృష్ణశవంమీద పంచాయతీ జరుపుతున్నారు. పురప్రముఖులు, సంఘశాసన కర్తలూను.

జైల్లో మతిచెడివున్న ప్రసాద్‌కీవార్త ఎట్లో చెవిన పడింది. ఆ అస్థిపంజరం, ఆ కృష్ణ జన్మస్థానం లోంచి, రివ్వున గోడకు ఢీకొని, విముక్తి పొందింది.

పదకొండయింది. సూర్యుడు తీక్షణ కిరణాలు పరుపుతున్నాడు. ఏటికావలి ఒడ్డున, రెండు చితుల నుండీ మంటలు కలుసుకుంటున్నాయి. పొగ క్రమ్ముకుంది.

విషాదగీతిక, నాలాపించిన కవిహృదయంలో మంటలు విపరీత చేష్టలుచేసే, సంఘం కళ్ళకి, పొగతెరలు!!

సోదరులారా!

మేహ, కుష్టు, సుఖ. చర్మ, బొల్లి మున్నగు దీర్ఘవ్యాధులవల్ల అమూల్యమగు జన్మను వ్యర్థము చేసుకోవద్దు.

ఇట్టి ఘోరవ్యాధులకు పరమ ఔషధము రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) వారిచే కనిపెట్టబడి 23 సంవత్సరములగా పరిశోధించుచు హిందూదేశమునందేగాక ప్రపంచమంతట వేనకువేలు రోగులు ఆరోగ్యవంతులగుటయే యిందులకు తార్కాణము.

**వివరములకు :—**

రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)

గోపాలపురము, (వయా) తణుకు.
(తూర్పు గోదావరిజిల్లా.)

బ్రాంచీలు :—

వాల్తేరు, ఆర్. యస్. పోస్టు.
గాంధినగర్, బెజవాడ.
3560. కింగ్సువే, సికింద్రాబాద్.

* “శ్రీవిస్ ఆమ్ల” తలనూనెనే తప్పక వాడండి. *